ప్రజాశక్తి

సోమవారం 27 మార్చి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై

5న 'చలో ఢిల్లీ' విజయవంతం

- మధ్య తరగతి ఉద్యోగుల ఐక్యవేదిక రౌండ్‌టేబుల్ తీర్మానం
- వివిధ రూపాల్లో విస్తృత ప్రచారానికి నిర్ణయం

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్రంలోని మోడీ-బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చే నెల ఐదో తేదీన జరిగే "చలో ఢిల్లీ" కార్యక్రమానికి సంపూర్ణ మద్దతునిచ్చి విజయవంతం చేయాలని మధ్యతరగతి ఉద్యోగుల ఐక్యవేదిక తీర్మానించింది. లక్షలాది మంది కార్మికులు, కర్షకులతో జరిగే ఈ మహా ప్రదర్శనలో మధ్యతరగతి ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు వివిధ రూపాల్లో ప్రచారం నిర్వహించాలని ఐక్యవేదిక నేతలు నిర్ణయించారు. స్థానిక బాలోత్సవ్ భవన్లో ఆదివారం మధ్యతరగతి ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. బ్యాంకింగ్ రంగంలోని పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెవిఎస్‌ఎస్‌సి బోస్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. 'చలో ఢిల్లీ' విజయవంతానికి ఉధృత ప్రచారంతోపాటు గేట్ మీటింగ్‌లు, ఇంటింటికీ కరపత్రాల పంపిణీ, పని ప్రదేశాలు, నివాస ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తీర్మానించింది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, జాతీయ నగదీకరణ విధానం రద్దు చేయాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు, కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. కాంట్రాక్టీకరణ విధానాలు ఆపాలని, అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, నిత్యావసర వస్తువులపై జిఎస్‌టి ఎత్తివేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి పట్టణాలకూ వర్తింపజేయాలని సమావేశం కోరింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై (మిగతా 6లో)

కట్టేది ఎప్పుడో! ఇచ్చేది ఎన్నడో!!

- ముందుకుసాగని టిడ్కో గృహాల నిర్మాణం
- రుణాలు మంజూరైతేనే పనులు ప్రారంభం
- ముందుకు రాని బ్యాంకర్లు
- రూ.262 కోట్లకుగాను రూ.88 కోట్లు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో టిడ్కో గృహాల నిర్మాణాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఏళ్లు గడస్తున్నా ఎక్కడేసి గొంగళి అక్కడే అన్న చందంగా నిర్మాణం తయారైంది. ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటి వరకు 80 శాతం కూడా నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం గమనార్హం. ఈనేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలు ఎప్పటికి పూర్తి చేస్తారో, లబ్ధిదారులకు ఎప్పుడు పంపిణీ చేస్తారో అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కార్పొరేషన్‌తోపాటు మరో మూడు మున్సిపాలిటీలతో కలిపి మొత్తం11520 టిడ్కో గృహాలను నిర్మించి లబ్ధిదారులకు ఇవ్వాలని గతంలో నిర్ణయించారు. విజయవాడ కార్పొరేషన్ పరిధిలో 6576 గృహాలు, నందిగామ పట్టణంలో 240, జగ్గయ్యపేట పట్టణంలో 3168, తిరువూరు పట్టణంలో మరో 1536 గృహాలను నిర్మించాలని భావించారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం చెబుతున్నట్లు అన్ని ప్రాంతాల్లో పనులేమీ జరగడం లేదు. దీనికి ప్రధాన కారణం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు కాకపోవడమే. ఇది వరకు ప్రభుత్వం బ్యాంకర్ల వద్ద తీసుకున్న రుణాల చెల్లింపుల బకాయిలు పెద్దఎత్తున నిలచిపోవడంతో ఈ గృహాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావడం లేదు. సింగిల్ బెడ్ రూమ్ 365 చదరపు అడుగుల విస్తీర్ణం గృహానికి రూ.3.15లక్షలు, డబుల్ బెడ్‌రూమ్ 430 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఇంటికి రూ.3.45 లక్షలు రుణం అవసరం అవుతుంది. అయితే జిల్లాలోని మొత్తం 11,520 టిడ్కో గృహాలకుగాను 7536 గృహాలకు బ్యాంకుల నుంచి రుణాలు అవసరవుతాయి. ఇందుకోసం బ్యాంకులను సంప్రదించారు. ఈఇళ్ల నిర్మాణాలకుగాను దాదాపుగా రూ.262 కోట్ల మేర రుణాలు మంజూరు చేయాల్సి ఉంది. అయితే అవి నేటికీ పూర్తి స్థాయిలో విడుదల చేయలేదు. బ్యాంకర్లు అరకొరగా మాత్రమే మంజూరు చేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పటి వరకు 3,654 ఇళ్లకు సంబంధించి కేవలం రూ.88.36 కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు తెలిసింది. ఇంకా 3,882 గృహాలకు రూ.173.64 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. పూర్తి స్థాయిలో రుణాలు మంజూరు చేస్తే తప్ప టిడ్కో గృహాల నిర్మాణాల పనులు పూర్తికావని అధికారులు చెబుతున్నారు. చెల్లింపుల బకాయిలు పెద్దఎత్తున పెండింగ్‌లో ఉండటంతో ప్రభుత్వం కూడా టిడ్కో ఇళ్లపై ఉదాసీనంగానే వ్యవహరిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎన్టీఆర్ జిల్లాలో టిడ్కో గృహాల వివరాలు

నగరం/పట్టణం	గృహాల సంఖ్య
విజయవాడ	6576
నందిగామ	240
జగ్గయ్యపేట	3168
తిరువూరు	1536
మొత్తం	11520

టెన్త్ పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

- మొత్తం 143 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- విద్యార్థులు 22,436 మంది
- ప్రజాశక్తితో డిఇఒతాహెరా సుల్తానా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా తెలిపారు. టెన్త్ పరీక్షలపై ఆమె ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న : టెన్త్ పరీక్షలు ఎప్పటి నుండి ప్రారంభం కానున్నాయి?

ఏప్రిల్ 3 నుండి 18వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

ప్రశ్న : ఎంతమంది విద్యార్థులు హాజరవుతున్నారు ?

జిల్లాలో మొత్తం 22,436 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 19,935 మంది, ప్రైవేట్ విద్యార్థులు 2,501 మంది ఉన్నారు. వీరిలో బాలురు 12,048 మంది కాగా, 10,388 మంది బాలికలు.

ప్రశ్న : ఎన్ని పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు ?

జిల్లా వ్యాప్తంగా 143 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం. అలాగే 143 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 143 మంది శాఖాపరమైన అధికారులను నియమించాం.

ప్రశ్న : పరీక్ష కేంద్రాలను ఎన్ని కేటగిరీలుగా విభజించారు ?

143 పరీక్షా కేంద్రాలకుగాను ఏ-కేటగిరిలో 65, బీ కేటగిరిలో 25 కేంద్రాలు కాగా, సీ-కేటగిరిలో 53 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. సి కేటగిరి పరీక్షా కేంద్రాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తున్నాం. సి కేటగిరి కస్టోడియన్స్ 34 మందిని నియమించాం.

ప్రశ్న : ఎన్ని రూట్లకు ఎంతమంది ఆఫీసర్లను ఏర్పాటు చేశారు?

కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పంపిణీ కోసం 10 రూట్లను ఏర్పాటు చేసి 10 మంది రూట్ అధికారులను, మరో 10 మంది అదనపు రూట్ అధికారులను నియమించాం. 29 స్టోరేట్ పాయింట్లు గుర్తించాం. ఇవన్నీ పోలీస్ స్టేషన్లే.

ప్రశ్న:మాల్ ప్రాక్టీస్ నియంత్రణకు తీసుకున్న చర్యలు?

ఎలాంటి అవకతవకలుగాని, మాల్ ప్రాక్టీస్‌గాని జరగకుండా పరీక్షల నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ - పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. విద్యా, రెవెన్యూ, పోలీసుశాఖల అధికారులతో జిల్లాలో 5 ఫ్లైయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశాం. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు తప్పనిసరిగా మూసి ఉంచేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం.

ప్రశ్న : విద్యార్థులకు ఉచిత ప్రయాణం లాంటివి ఏమైనా చేశారా ?

విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకుగాను అవసరమైన సంఖ్యలో ఆర్‌టిసి బస్సులు నడపాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఇప్పటికే ఆదేశించారు. హాల్‌టికెట్‌ను చూపి (మిగతా 6లో)

అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే

రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు

- కాంగ్రెస్ సంకల్ప సత్యాగ్రహ దీక్షలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

సత్యాగ్రహ దీక్షలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, నరహరిశెట్టి నరసింహారావు, మద్దతుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రధాని మోడీ అదానీ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేయించారని, ఈ చర్యను యావత్ దేశ ప్రజానీకం వ్యతిరేకిస్తోందని ఎపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఘాటుగా విమర్శించారు. విజయవాడ వన్‌టౌన్‌లోని హెడ్ పోస్టాఫీసు సమీపంలోని గాంధీజీ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ కాంగ్రెస్ ఆధ్వర్యాన సంకల్ప సత్యాగ్రహ దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబాన్ని బిజెపి ప్రభుత్వం దుర్బుద్ధితో వేధించాలని చేస్తోందని విమర్శించారు. అదానీ, అంబానీలకు ప్రధాని మోడీ వేల కోట్లు దోచిపెడుతున్నారని, ఈ విషయాలపై నిలదీస్తున్న రాహుల్ గాంధీని



యాడ్ డిజైనర్ కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు అడ్వర్టయిజ్‌మెంట్ డిజైనర్ కావలెను

అర్హత : తెలుగు, ఇంగ్లీష్ భాషలలో కంపోజ్, ఫొటోషాప్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్ లలో వర్క్ చేయగలగాలి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు : 94900 99212, 94900 99205

ప్రజాశక్తి భవన్

అమరారెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరుజిల్లా.

కమ్యూనిటీ హాలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని డిపో సెంటర్‌లో ది జగ్గయ్యపేట, వత్సవాయి మండలం జిల్లా పరిషత్ స్కూల్స్ ఎంప్లాయిస్ కో-ఆప్ రేటివ్ క్రెడిట్ సొసైటీ వారు 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ టీచర్ సొసైటీ సభ్యులకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వారు ఇల్లు నిర్మించేందుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పట్టణ కౌన్సిలర్లు గింజుపల్లి వెంకట్రామయ్య, కాశీ కిషోర్, తన్నీరు నాగేంద్ర, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆడపా నాగ మురళి, టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ శెట్టి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

లింగాలపాడులో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో ఆక్రమణలు తొలగించారు. పోలీసు భద్రత మధ్య నందిగామ తహశీల్దార్ నరసింహారావు ఆధ్వర్యంలో పోక్లెయిన్ తో ఆక్రమణలు తొలగించారు. లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి అవరోధంగా ఉన్న ఆక్రమణలు తొలగించారు.ఆక్రమణలు తొలగింపు పై గ్రామంలో కొంతమంది అభ్యంతరములు వ్యక్తం చేశారు.

పేదలు ఇళ్ళు కూల్చటం అన్యాయం : టిడిపి

అధికార పార్టీ నేతల అహంకార ధోరణికి,రావణ చేష్టలకు,రాక్షస ఆటలను మట్టుపెట్టి వైసిపి పార్టీని భూస్థాపితం చేసే రోజు అతి దగ్గరలోనే ఉందని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విమర్శించారు. లింగాలపాడు గ్రామంలో గత రాత్రి బీసీ కాలనీలో అధికారులు ముందస్తుగా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా 9 కుటుంబాల ఇళ్లను ఆక్రమణలో ఉన్నాయంటూ కూల్చివేయడాన్ని సౌమ్య ఖండించారు. ఆదివారం రాత్రి బాధితులు, గ్రామస్తులు, స్థానిక తెదేపా నేతలతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే దీనిపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై వెంటనే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గృహాలకు నీటి తీరువా విరమించాలి : టిడిపి

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : రామవరప్పాడు పంచాయతీ పరిధిలో నీటి తీరువా పేరుతో ఇంటి పన్నుల పైన గృహ యాజమానులపై అదనపు భారాలు మోపుతున్నారని తెదేపా నాయకులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఏటా ఇంటి పన్నును 5 శాతం పెంచుకోవచ్చని, కానీ ఐదేళ్లకు గరిష్ఠంగా 20 శాతం మించకూడదన్నారు. 2016 నుంచి 2021 వరకు 25 శాతం విధించారని మండిపడ్డారు. కుళాయి లేని ఇళ్లకు నీటి పన్ను వేశారని విమర్శించారు. అధికారులు స్పందించి చట్ట ప్రకారం పన్ను వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్షులు నబిగారి కొండయ్య, మున్నంగి సత్యనారాయణ, అద్దేపల్లి సాంబశివ నాగరాజు, పట్టపు చంటి, బొమ్మసాని అరణకుమారి, వెంకట సుబ్బారావు, సత్యనారాయణ, శివరామ్ లు పాల్గొన్నారు. కాగా ఈ విషయం పై పంచాయతీ కార్యదర్శి జి. రామోహనరావు ను వివరణ కోరగా, పంచాయతీరాజ్ శాఖ నిబంధనలు మేరకు నీటి తీరువా పన్ను వేసినట్లు చెప్పారు. పంచాయతీ పాలకవర్గం కూడా ఆ తీర్మానం ను ఆమోదించినట్లు చెప్పారు.

గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని బుద్ధ విహార్ పార్కులో బుద్ధుని విగ్రహం పక్కన బుద్ధుడు బోధించిన ధ్యాన సాధన కోసం గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రం నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభించారు. ఈ గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రంనకు స్థానిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు కొద్దికాలం క్రితం శంకుస్థాపన చేశారు. ఒకప్పటి ప్రముఖ బౌద్ధారామంగా విరాజిల్లిన జగ్గయ్యపేట ప్రాంతంలో గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రం నిర్మాణం ఈ ప్రాంతానికి పూర్వవైభవం తీసుకొస్తుం దని ధ్యానులందరూ ఆశిస్తున్నారు. జగ్గయ్యపేట పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజల ఉపయోగం కొరకు నిర్మిస్తున్న ఈ ధ్యాన కేంద్రం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సంకల్పంతో పనిచేస్తున్నామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి వి రామారావు, పి సత్య శ్రీనివాస్ రావు, చిన్నం ప్రసాద్, పసుపుల పుల్లారావు, రాధాకృష్ణ, మీసాల బాలాజీ రావు, మల్లికార్జునరావు , జోజి మేస్త్రి తెలియజేశారు.

ఆర్థిక సాయం చేస్తున్న సిఐ కె సతీష్

క్షతగాత్రుడికి సాయం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ సిఐ కె. సతీష్ తన కుమార్తె సత్య లక్ష్మి హర్షిత చేతుల మీదుగా కష్టాలలో యువకుడి తండ్రికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే నందిగామ మండలం గోళ్లమూడి గ్రామానికి చెందిన షేక్ బాబు సాహెబ్ ప్రమాదంలో గాయపడగా ఒక వార్తాపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన సిఐ కే సతీష్ తన కుమార్తెతో కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని సాహెబ్ కుటుంబసభ్యులకు అందజేశారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని ఐశ్వర్య గ్రాండ్స్ అపార్ట్మెంట్‌లో కేర్ స్పెషాలిటీ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎముక లు కీళ్ళు మోకాళ్ళు వివిధ రకాల ఆర్థో సమస్యలకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. సుమారు 200 వందల మందికి వైద్య సేవలందించారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభానుతెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన వత్సవాయిలో శనివారం రాత్రి జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన పోలంపల్లి గ్రామానికి చెందిన మల్లాది చుక్కమ్మకు 55 వేల రూపాయలు, గోపినేనిపాలెం గ్రామానికి చెందిన కొల్లా కోటేశ్వరరావుకి 90వేల రూపాయలు, కాకాని రామారావుకి 1లక్ష 20వేల రూపాయలు, పెంటేలవారి గూడెం గ్రామానికి చెందినజక్కులలక్ష్మీకి 85 వేలరూపాయలు, మక్కపేట గ్రామానికి చెందిన అలాసకాని వెంకటేశ్వర్లుకి 75 వేల రూపాయలు, భీమవరం గ్రామానికి చెందిన ఎనకేపల్లిధర్మారావుకి 60 వేలరూపాయలు, చింతకుంట్లనాగార్జునకు 12 వేలరూపాయలు సీఎంఆర్ఎఫ్ నగదుచెక్కులను ఉదయభాను లబ్ధిదారులకు అందజేశారు.

2న అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండలంలో ప్రధాన గ్రామమైన నున్నలో ఏప్రిల్ 2 వ తేదీన రూ.2.70 కోట్ల తో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను ప్రారంభం చేయనున్నట్లు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్రగెడ్డి నాగిరెడ్డి చెప్పారు. గ్రామంలో మూడు మంచినీటి పథకాలు, సచివాలయం, హెల్త్ క్లినిక్, ఒక రోడ్డు ను గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ప్రారంభం చేయనున్నారని అన్నారు.

నేడు నున్న పంచాయతీ సమావేశం : నున్న గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం ఈ నెల 27న జరగనున్నట్లు కార్యదర్శి జీటీవీ రమణ చెప్పారు. సర్పంచ్ సరళ అధ్యక్షతన రూపొందించిన అభివృద్ధి పనులపై చర్చించనున్నట్లు చెప్పారు. పాలకవర్గ సభ్యులు, ఎంపిటిసి లు విధి గా హాజరు కావాలని కోరారు.

శిలాఫలకం తొలగించడం పై టీడీపీ ఫిర్యాదు : నున్న లో రంగా దిమ్మ వద్ద రూ.17 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన సీసీ రోడ్ ప్రారంభోత్సవ శిలాఫలకం మాయం అయ్యిందని టీడీపీ నాయకులు దండు రాజు పంచాయతీ కార్యదర్శి రమణ కు ఫిర్యాదు చేశారు. ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న ఆ ఫలకం ను కావాలనే తొలగించడం జరిగిందని ఆరోపించారు. సమగ్ర విచారణ చేయాలని కోరారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-మైలవరం : ప్రతిఒక్కరూ హెల్మెట్‌ను తప్పనిసరిగా వాడాలని, తద్వారా విలువైన జీవితాలను కాపాడుకోవచ్చని ఎస్సై రాంబాబు, ఎల్‌బిఆర్‌సి ఈ ప్రిన్సిపాల్ డా. కే. అప్పారావు అన్నారు. ఎల్ బి ఆర్ సి ఈ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు కనిమర్ల తండా గ్రామంలో హెల్మెట్ వినియోగం,రోడ్డు ప్రమాదాల నివారణ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ విధిగా ధరించి ప్రమాదాల నుండి రక్షణ పొందాలన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రత పరిరక్షణ కోసం టౌన్ పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు సిఐ సతీష్ ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ రౌడీషీటర్లతో మాట్లాడుతూ ప్రజా శాంతికి భంగం కలిగించే విధముగా రౌడీ షీటర్లు ఏ విధమైన అవంతరాలు కలిగించరాదని చట్టానికి అనుగుణంగా నడుచు కోవాలన్నారు. ఎస్సైలు పండు దొర, సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

ప్రజాశక్తి-మైలవరం : రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం నుండి అనర్హత వేటు వేసినందుకుగాను కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆదివారం స్థానిక నూజివీడు రోడ్ లోని గాంధీ,పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్ర కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల నాగేశ్వరరావు, మసనం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సహకార రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-వత్సవాయి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉదయబాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వ్యవసాయంతో పాటు అన్ని సహకార రంగాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రైతులకు విత్తనం మొదలు విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాల సేవలను అందిస్తున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండుగా అన్నారని, కానీ నేడు జగన్మోహన్ రెడ్డిపాలనలో వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారన్నారు. అలాగే రైతులు పంట నష్టపోయిన వెంటనే వారికి నష్టపరిహారం అందించడంతోపాటు గిట్టుబాటు ధర కూడా కల్పిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా భీమవరం గ్రామం నందు ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, హైవే నుండి భీమవరం మెయిన్ రోడ్డు త్వరలో అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,గ్రామ సర్పంచ్ భీమాల సుజాత, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, జడ్పిటిసి యేసుపోగు దేవమణి,ఎంపీపీ చేంబేటి వెంకటేశ్వర్లు,సొసైటీ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నర్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉదయభాను

సామాజిక సేవల్లో 'వెనిగండ్ల'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ అనేక సేవా కార్యక్రమాలను గుడ్లవల్లేరు మండలంలో ప్రారంభించిన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము. గుడివాడ నియోజకవర్గంలో విద్య వైద్యం, ఉద్యోగం కల్పన

కళ్లజోళ్లు పంపిణీచేస్తున్న వెనిగండ్ల రాము

ముఖ్య ఉద్దేశంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందించాలని ఉద్దేశంతో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. 40 కంపెనీల ప్రతినిధులు హాజరై 1100 వందల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించారు. గుడ్లవల్లేరు మండలంలో మెగా మెడికల్ క్యాంపు ద్వారా 2500 మందికి అనేక రకాల వైద్య సేవలు ప్రముఖ వైద్యులచే అందించి ఉచిత మందులు, ఉచిత కళ్ళజోళ్ళు, ఉచిత ఆపరేషన్లు అందించారు. మొబైల్ అన్నా క్యాంటీన్ ద్వారా నిత్యం 300 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో నీటి సమస్య తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు మంచినీటిని అందిస్తున్నారు. యాక్సిడెంట్లు జరిగి వైద్యం చేయించుకోవాలని పేదలకు ఉచితంగా ఆపరేషన్ చేయించి వారికి అండగా నిలబడ్డారు.

రాబోయే కాలంలో గుడివాడ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలని ముఖ్య ఉద్దేశంతో నిరంతరం సేవాభావంతో కృషిచేస్తున్నానని వెనిగండ్ల రాము తెలిపారు.

500 మందికి కళ్లజోళ్లు పంపిణీ

తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో 500 మంది నిరుపేదలకు కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం మండల టిడిపి పార్టీ కార్యాలయం వద్ద అందజేశారు. ఫిబ్రవరి 24వ తేదీన గుడ్లవల్లేరులో మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఆ క్యాంపులో కంటి పరీక్షలు నిర్వహించగా 500 మందికి కళ్ళజోళ్ళు అవసరమని డాక్టర్లు గుర్తించారు. వారికి ఆదివారం కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి , వల్లభనేని వెంకట రావు, పొట్లూరి రవిబాబు, అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, వీరమాచినేని శివప్రసాద్ , పోలవరపు వెంకటరావు, చాపరాల రాజా, జంగం మోహన్ రావు , సత్తార్ , వల్లభనేని వరప్రసాద్, పళ్లెం నరసింహారావు , కోలా రాధాకష్ణ, బొర్రా నాగేశ్వరరావు, మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-పెదపారుపూడి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంత పాలనకు కౌంట్ డౌన్ మొదలైందని, 2024లో టిడిపి ప్రభుత్వం అధికారం లోకి రావడం తథ్యమని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామ శివారు శివాపురంలో

వైద్య సిబ్బందితో టిడిపి నాయకులు

ఎన్నారై మొవ్వ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నారై మొవ్వ వెంకటేశ్వరరావు ప్రతి సంవత్సరం తన స్వగ్రామమైన వెంట్రప్రగడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్య సేవలను వైద్యులు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. జగన్మోహన్ రెడ్డి పతనం ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేలిపోయిందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఆపడం ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, మాజీ ఎంపీపీ పునుకొల్లు వెంకట రత్న ప్రసాద్ (పాపాయి), కూచిపూడి సుబ్బయ్య, గొరిపర్తి రవికుమార్, వంకినేని శ్రీరాములు, జాజుల ప్రసాద్, కూచిపూడి వెంకటరత్నం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఖాదర్‌వలి

సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)

ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్, రైతునేస్తం ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కృషిరత్న, స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్ వలీ ముఖ్య అతిథిగా హాజరై సందేశం ఇచ్చారు. సిరిధాన్యాలైన కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జలు మొదలైన వాటిల్లో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రోజువారీ ఆహారంలో వీటిని తీసుకోవడం ద్వారా ఈ ఆధునిక రోగాల భారిన పడకుండా మనలను రక్షించు కోవచ్చునన్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే శారీరిక శ్రమతో పాటుగా మంచి ఆహారపు అలవాట్లు క్రమబద్ధమైన జీవన శైలిని అలవాటు చేసుకోవాలన్నారు. అధ్యక్షత వహించిన రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిరిధాన్యాలను రైతులు ఎక్కువగా సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారత్ ట్రస్ట్ డైరక్టర్ శ్రీ పరదేశి, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదాతలను ఇబ్బందులు పెట్టడం తగదు : టిడిపి

ప్రజాశక్తి - మొవ్వ

అన్నదాతలను ఉసురుపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి సరైన సమయంలో గుణపాఠం నేర్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. మొవ్వ మండలం మంత్రిపాలెం గ్రామంలో 'ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి' నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. ధాన్యం డబ్బులు జమకాక చేతిలో చిల్లిగవ్వ లేక తాము పడుతున్న అగచాట్లను వివరించారు. ప్రభుత్వ విధానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన నేతలు రైతు సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికే తహశీల్దారుకు వినతిపత్రం అందించామని ప్రభుత్వం నుండి రైతులకు అనుకూలంగా స్పష్టత రాకుంటే రైతులతో కలిసి రైతుపోరు పేరిట ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, యద్దనపూడి రాజశేఖర్, మంత్రిపాలెం గ్రామపార్టీ అధ్యక్షుడు వేమూరి రజనీకాంత్, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్, బోగాది నాగేశ్వరరావు, రాజులపాటి మస్తాన్, రాజులపాటి వెంకటేశ్వరరావు, తాతా నాని, దేవినేని రమేష్, మురారి శివనాగరాజులతో పాటు పలువురు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిర్మాణంలో ఉన్న ఇళ్లు ఇవే..

ఇళ్ల స్థలాల లేఅవుట్లలో మౌలిక వసతులేవీ?

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో సరైన వసతులు లేక లబ్ధిదారులు అవస్థలు

నిరుపయోగంగానే కరెంట్ స్థంభాలు

పడుతున్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మౌలిక వసతులు కల్పించకపోవటంతో నిర్మాణాలు ముందుకు సాగక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మౌలిక వసతులు కల్పించటానికి ప్రాధాన్యత ఇవ్వాలని కరుతున్నారు. అంతర్గత రహదారులు లేక ఇల్లు కట్టుకునే లబ్దిదారులు మెటీరియల్ చేర్చుకోవడానికి నానా ఇబ్బందులు

రోడ్డు దుస్థితి

పడుతున్నామని అంటున్నారు. నీటి పైపులైన్లు కూడా పగిలిపోవడంతో నీరు వధాగా పోతుందని వాడుకోవడానికి నీళ్లు రావడంలేదని ఆరోపిస్తున్నారు. లేఔట్కు విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉన్నా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అది కూడా కార్యరూపం దాల్చలేదు. విద్యుత్ స్తంభాలు వచ్చినా వాటిని ఏర్పాటుచేయకపోవటంతో రోడ్డుపై నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. మెటీరియల్ తోలుకోవాలంటే అదనపు ఖర్చుతో ఇబ్బందులు పడుతున్నామని లబ్దిదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లేఔట్లో అంతర్గత రహదారులు, నీటి సౌకర్యం, విద్యుత్ కల్పించాలని కోరుతున్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి-గన్నవరం(జంక్షన్)

ఉపారామ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆదివారం వీరవల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. స్పెషల్ క్యాంపులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పంచాయతీ పరిసర ప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్త, ముళ్ళ కంపలను తొలగించారు. ప్రతి ఇంటికి వెళ్ళి మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తను నిల్వ ఉంచకూడా దూర ప్రాంతాల్లో పడేయాలని

సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.శ్రీహరిబాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యేసు మార్గం ఆచరణీయం : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి

యేసు క్రీస్తు చూపిన మార్గంలో అందరూ అందరూ నడవాలని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. పెదపారుపూడి గ్రామంలోని చింతల దళితవాడ ఆర్‌సిఎం చర్చిలో సిలువ మార్గం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చప్పిడి కిషోర్, సాయిల

శ్రీనివాసరావు, నాగనబోయన గాంధీ, నాగన బోయన శ్రీనివాసరావు, అంగిరేకుల రమణయ్య, అంగిరేకుల రామకృష్ణ, బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, పనుకోళ్ల సందీప్, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 'స్పందన'

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించవచ్చు కలెక్టర్ తెలిపారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన : నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలు తమ వినతులను స్పందన కార్యక్రమంలో అందించి పరిష్కారించుకోవాలని సబ్ కలెక్టర్ అదితిసింగ్అన్నారు. డివిజన్ స్థాయి అధికారులు స్పందన కార్యక్రమానికి తప్పని సరిగా హాజరు కావాల్సి ఉంటుందని సబ్ కలెక్టర్ కోరారు.

డాక్టర్ వరుణ్ కార్డియాక్ సెంటర్ ఆధ్వర్యంలో

గుండె ఉచిత వైద్య పరీక్షా శిబిరం

- 200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : వడ్లమూడి బ్రదర్స్ ఛారిటబుల్ ట్రస్ట్, డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్ సంయుక్తంగా గొల్లపూడిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 200 మందికి గుండె సంబంధ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి మందులను అందచేశారు. ఈసందర్భంగా ప్రముఖ కార్డియాలజిస్టు, డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్ అధినేత డాక్టర్ గుంటూరు వరుణ్ మాట్లాడుతూ వైద్య పరీక్షలో అవసరమైన వారికి ఏప్రిల్ 2వ తేదీ నుండి బెంజిసర్కిల్ వద్ద గల ఆసుపత్రిలో ఉచితంగా యాంజియోగ్రామ్ పరీక్షలను కూడా చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ వరుణ్ గుండె సంబంధ సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలియచేశారు. అలాగే ప్రతిరోజూ వ్యాయామం

చేయాలని, ముఖ్యంగా వాకింగ్ చేయడం వలన గుండె సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వడ్లమూడి బ్రదర్స్ ఛారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ వడ్లమూడి రామకృష్ణ, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల రసాల పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ కార్పొరేటర్ పణుకు శేషగిరిరావు(శేషు) మూడవ వర్ధంతి సందర్భంగా ఆదివారం వన్‌టౌన్ రథం సెంటర్ వద్ద కొరగంజి భాస్కరావు ఆధ్వర్యంలో వెయ్యి గ్లాసుల పండ్ల రసాలను భక్తులకు, ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పణుకు శేషు కుమారులు పణుకు రమేష్, పణుకు రాజేష్ (అడ్వకేట్), దుర్గా బ్యాంకు మాజీ అధ్యక్షులు కొరగంజి ప్రభాకరరావు (భాను), శ్రీ నగరాల దేవస్థానం మాజీ అధ్యక్షులు పోతిన బేసుకంటేశ్వరుడు, మాజీ సహాయకార్యదర్శి మజ్జి ఈశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ తదితరులు పాల్గొని భక్తులకు పండ్ల రసాలు పంపిణీచేశారు.

అచ్చెన్నాయుడి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మండలంల కొటికలపూడి గ్రామంలో కేక్ కట్ చేసి శుభాకాంక్ష లు తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ రామినేని రాజా, పార్టీ ప్రెసిడెంట్ పల్లె శ్రీనివాసరావు, కేతనకొండ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొమ్మూరి గోపాలరావు, గ్రామ సీనియర్ పార్టీ నాయకులు ఎడ్లూరి శివయ్య, మల్నీడి గాంధీ, జొన్నలగడ్డ వెంకయ్య, పూర్ణచంద్రరావు, హనుమంతరావు, రెంటపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ పట్టణంలోని కాకాని నగర్ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఆదివారం ు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహించారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు.

'చలో ఢిల్లీ' గోడపత్రికల ఆవిష్కరణ

భవానీపురంలో...

వన్‌టౌన్‌లో...

సింగ్‌నగర్‌లో...

ప్రజాశక్తి - భవానీపురం : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై, కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని కోరుతూ ఏప్రిల్ 5వ తేదీన చేపట్టిన ఛలో ఢిల్లీలో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. అజయ్‌కుమార్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏపిల్ 5వ తేదీన తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో ఆదివారం గట్టువెనుక ఊర్మిళానగర్‌లో ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ ముఠా కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించి, వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ సంస్థలైన ఆదానీ, అంబానీలకు వేల కోట్లు దోచిపెడుతున్న మోడీ విధానాలపై ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పని భద్రత, పి.ఎఫ్, ఈఎస్‌ఐ, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు వెంకట్రావు (చౌదరి), కార్యదర్శి ఇ.వి. నారాయణ, నాయకులు ఎస్. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5,6 తేదీలలో జరిగే ఛలో ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ప్రకాష్ నగర్ సెంటర్‌లో గోడపత్రిక ఆవిష్కరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్ సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తోందన్నారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమ చట్టం మాత్రమే కాకుండా చట్టాలన్నిటిని రద్దుచేసి కార్మికులకు ఏమాత్రం ప్రయోజనం లేని పద్ధతిలో 4 లేబర్ కోడ్‌లను తేవాలని చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వీటిని నిరసనగా చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు సెంట్రల్ అధ్యక్షులు కె.దుర్గారావు, బిల్డింగ్ రంగం సెంట్రల్ సిటీ కార్యదర్శి యం.బాబురావు, చింతల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అప్పలరాజు,కమిటీ సభ్యులు దుర్గారావు,అప్పలనాయుడు పాల్గొన్నారు.

అలాగే అంగన్వాడి టీచర్లను ఆయాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరుతూ ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొవాలని ఎన్టీఆర్ జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి. గజలక్ష్మి ఎన్.సిహెచ్ సుప్రజ కోరారు. ఆదివారం న్యూ రాజరాజేశ్వరి పేటలో అంగన్వాడి కేంద్రాల వద్ద చలో ఢిల్లీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె. దుర్గారావు, సెంట్రల్ సిటీ సిఐటియు కార్యదర్శి ఎం. బాబురావు అంగన్వాడి సెక్టార్ల నాయకులు పి. రమాదేవి, బి. చైతన్య, దుర్గ, గ్రేస్ మేరీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో కార్మిక కర్షక ర్యాలీని విజయవంతం చేయాలని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సిఐటియు నాయకులు కే గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కటికల సురేష్, కటారపు రాయప్ప, చంద్ర సుబ్బారావు, జాస్తి లోకేషశం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ :** కేంద్రంలోని మోడీ-బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ, కైలురైతుల విధానాలకు వ్యతిరేకంగా వచ్చే నెల 5న నిర్వహించే "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక రైల్వే స్టేషన్ పార్సిల్ ఆఫీసు ఆటో స్టాండ్ వద్ద జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాద్ మాట్లాడారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కోశాధికారి కె. దుర్గారావు, పార్సిల్ ఆఫీస్ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు పి. తిరుపతయ్య,బి. లక్ష్మణ,బి. వెంకటేశ్వరరావు,ఎం. కొండ, జి. ఎన్. టి కష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** కార్మికులకు ఇప్పటికి వున్న చట్టాలను, హక్కులను పూర్తిగా రద్దు చేసి, యజమానులకు బానిసలుగా మార్చే కార్మిక కోడ్‌ల ప్రతిపాదనను మోడీ ప్రభుత్వం విరమించుకోవాలని, అన్ని సరుకుల ధరలను అరికట్టి, ప్రజానుకూల విదాలను అమలుచేసి, కార్పొరేట్ అదానీ, అంబానీలకు చేస్తున్న సేవలను మానుకోవాలని.. సి.ఐ.టి.యు. ఎన్.టి.అర్.జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి నరసింహారావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో లక్షలాది మంది కార్మిక, రైతులతో జగుగుతున్న మహా నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం కొత్తపేట, ఎం.హెచ్.శ్రామిక భవన్‌లో గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు. పశ్చిమ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటరావు (చౌదరి), ఈ.వి.నారాయణ, నాయకులు ఎస్. సుబ్బారెడ్డి, నాగ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గంపలగూడెం:** భవన నిర్మాణ కార్మికుల సాధనకై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా భవన నిర్మాణ కార్మికుల గౌరవ అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం గంపలగూడెం లో గల బ్యాంకు సెంటర్ నందు మండల స్థాయి భవన నిర్మాణ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ కార్యక్రమాలను పొందేందుకు ప్రతి కార్మికుడు ఉద్యమించాల్సిన అవసరం ఉందని వివరించారు. అందులో భాగంగానే ఢిల్లీ కార్యక్రమం అని వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షుడు ఏ వెంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నార.ు **ప్రజాశక్తి-వీరులపాడు :** మండలంలోని దొడ్డదేవరపాడు గ్రామంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ మహా సంఘర్షణ కార్మిక కర్షక ర్యాలీని జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్, రైతు సంఘం నాయకులు కోడూరు పిచ్చేశ్వరావు, పల్లెకంటి బాబు, కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, సిఐటియు నాయకులు హరిబండ్ల ఆనందరావు, పుల్లయ్య, పల్లెకంటి ప్రసాదరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఏ కొండూరు :** వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు రైతు సంఘం, కౌలు రైతు సంఘం, నాలుగు సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని చీమలపాడు గ్రామంలో ఆదివారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. శివనాగరాణి మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి పానం ఆనందరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ళ అమ్మిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు,రైతు సంఘం నాయకులు రామకష్ణ ,సిఐటియు నాయకులు టి విజయలక్ష్మి ,గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గోపిరాజు, సోములు ,యోహాను ,మరియమ్మ మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఏప్రియల్ 5, 6 తేదీలలో జరుగనున్న చలో డిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కళానగర్‌లోని పలు ప్రాంతాలలో కరపత్రాలను పంపిణీ చేసినట్లు సిఐటియు తూర్పు నగర అధ్యక్షులు వి.బి. రాజు తెలిపారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు, రైతులు, రైత కార్మికులు, కౌలు రైతులు 20 డిమాండ్ల సాధణకోసం మహాధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈప్రచారకార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

విజయవాడలో...

గంపలగూడెంలో...

నందిగామలో...

వీరులపాడులో...

నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

విద్య నైతిక విలువలతో ఉండాలని, జ్ఞాన సముపార్జన సమాజ శ్రేయస్సుకు ఉపయోగకరంగాఉండాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె హేమచంద్రారెడ్డి అన్నారు. స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 25వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో శనివారం రాత్రి ఘనంగా

నృత్యప్రదర్శనలు చేస్తున్న విద్యార్థినులు

నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ 'ఇంజనీర్' వల్లూరుపల్లి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కె.హేమచంద్రారెడ్డి మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్య ఎంతో ఉత్కృష్ట మైనదన్నారు. దానిని అభ్యసించడం పూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణించారు. మనిషి విజయం దిశగా అడుగులు వేసేటప్పుడు అవరోధాలు ఎదురవుతాయన్నారు. వాటిని అధిగమించిన నాడే విజయం సొంతమవుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ వార్షిక నివేదికను సమర్పించారు. గత సంవత్సర కాలం పాటు కరోనా విపత్కర పరిస్థితిల్లో సైతం కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. కళాశాల 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గత నెల రోజులుగా విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. హేమచంద్రారెడ్డిను కళాశాల ప్రిన్సిపల్ డా.జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ తదితరులు దుశ్శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో గౌరవంగా సత్కరించారు. అనంతరం అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను, నగదు బహుమతులను, మెరిట్ కమ్ మీన్స్ అవార్డు ఫర్ నీడి బెస్ట్ అడ్మిటెడ్ స్టూడెంట్ ఇన్ బిటెక్ ఆఫ్ ఎస్ఆర్‌జిఇసి, సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డులను ముఖ్యఅతిథి ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, ప్రెసిడెంట్, ప్రమోటర్ సొసైటీ వి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ ప్రమోటర్ సొసైటీ కేవీ కృష్ణారావు, కో సెక్రటరీ అండ్ కో కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. సుమారుగా రూ.7.33 లక్షల నగదు బహుమతులుగా అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.బ 2015, 2016, 2017, 2018 విద్యా సంవత్సరాలకు ఉత్తమ విద్యార్థి కేటగిరిలో వరుసగా ఇంకొల్లు ప్రియాంక, తలుపుల రవితేజ, ఉదత్తు మానస, తూరగ

బహుమతులు అందజేస్తున్న కె.హేమచంద్రారెడ్డి

కృష్ణ కౌశిక్‌లకు బంగారు పతకాలు, రూ.10 వేలు నగదు, ఉత్తమ మహిళా విద్యార్థి కేటగిరిలో వరుసగా ఇంకొల్లు ప్రియాంక, అతుకూరి శ్రీ లక్ష్మీ పూజిత, ఉదత్తు మానస, సిరాజున్నిసలకు బంగారు పతకం, రూ.5,000 నగదును హేమచంద్రారెడ్డి అందశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వి.సత్యనారాయణరావు, కో సెక్రెటరీ అండ్ కో కరస్పాండెంట్ వి.రామకష్ణ, ప్రమోటర్ సొసైటీ అధ్యక్షులు వి.సుబ్బారావు, ఉపాధ్యక్షులు కేవీ కృష్ణారావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండరామారావు, డాక్టర్ ఎంఆర్‌సిహెచ్ శాస్త్రి, డైరెక్టర్ డాక్టర్ బి.కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు, కన్వీనర్ డాక్టర్ కే ఎన్ ప్రకాష్, కో కన్వీనర్ డాక్టర్ సిహెచ్ సురేష్, వివిధ కార్యక్రమాల నిర్వాహకులు, విభాగాధిపతులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దూదేకులను ఎస్‌సిల్లో చేర్చాలి

ప్రజాశక్తి-గన్నవరం

దూదేకులను ఎస్సీల జాబితాలో చేర్చడానికి కేంద్రానికి రాష్ట్రం నుంచి తీర్మానం చేసి పంపేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవ చూపాలని నూర్ బాషాలు, దూదేకుల మైనార్టీల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓతూరి రసూల్ కోరారు. మండలంలోని దావాజిగూడెం పామర్తి నగర్లో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రసూల్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్సార్ నూర్ బాషాల సంక్షేమం కోసం ఫెడరేషన్ స్థాపించారని గుర్తుచేశారు. ఆయన తనయుడు సీఎం వైఎస్. జగన్ ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి మరింత చేయూత అందించారని

నియామక పత్రాన్ని స్వీకరిస్తున్న చిన్నమస్తాన్

తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ ఆర్థిక పురోభివద్ధికి తోడ్పాటునందిస్తున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముస్లిం, మైనార్జీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కుల ధృవీకరణ పత్రాలు అందించడం, వారి సమస్యల పరిష్కారానికి పులిమద్ది చిన్నమస్తాన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. అనంతరం సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా పులిమద్ది చిన్నమస్తాన్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పేరాబిని నియమిస్తూ ఉత్తర్వులను రసూల్ అందజేశారు. సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి ఎంబీఏ. నాగూర్బాబు, నూర్ బాషాల ట్రస్ట్ చైర్మన్ షేక్ సైదులు, సీఐటీయూ నాయకులు బడుగు మరియదాసు. మసీదు కమిటీ అధ్యక్షులు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. సుమారు 10వేల మంది యాత్రికులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి

మొక్కుబడులను తీర్చుకున్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం గోపి, కార్య నిర్వహణ అధికారి కానూరు సురేష్ బాబు యాత్రికులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ఏర్పాటుచేశారు.5 అల్లాపురంలో కరపత్రాలు పంచుతున్న ప్రజా సంఘాల నాయకులు,

మాట్లాడుతున్న మల్లంపల్లి ఆంజనేయులు

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి-గన్నవరం

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కోరుతూ ఏప్రిల్ 5న జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని ఆదివారం అల్లాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజాసంఘాల నాయకులు ప్రచారం చేశారు. ఏపీ రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు, సిఐటియు నాయకులు బెజవాడ తాతబ్బాయి, మిరప నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు, ఆరేపల్లి మోహనరావు, కౌలు రైతు సంఘం నాయకులు ఏసుదాసు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ సాయికి జాతీయ అవార్డు

గన్నవరం : గన్నవరం మండలం దావాజిగూడెం గ్రామానికి చెందిన డి. జి ఎం.ఎన్. సాయి కుమార్ ఆదివారం తిరుపతి యూత్ హాస్టల్‌లో నిర్వహించిన సభలో ఫొటోగ్రఫీ రంగంలో జాతీయ స్థాయి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన వే ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన సభలో విశిష్ట అతిథి ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ రీజినల్ డైరెక్టర్,తిరుపతి హబ్ ఎపి.టి.డి.సిఎగ్జికూటివ్ డైరెక్టర్ డా.రావూరి రమణ ప్రసాద్,నిర్వాహకులు చేతులు మీదుగా సాయి పురస్కారం తీసుకున్నారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ తమ వంటి కళాకారులను గుర్తించి ప్రోత్సహించిన వే ఫౌండేషన్ కమిటీ,వారికి తన ఉన్నతికి నిరంతరం ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఉగాది పురస్కారాన్ని అందుకుంటున్న సాయి

త్రిపురలో కార్మికులపై దాడికి సిఐటియు నిరసన

కంకిపాడు : త్రిపుర రాష్ట్రంలోని అనేక ప్రజా సంఘాల కార్యాలయాలపైన, కార్మికుల పైన, వారి గృహాలపైన బిజెపి, ఆర్ఎస్ఎస్ గుండాలు చేస్తున్న దాడిని ఖండించాలని సిఐటియు నాయకులు చిక్కవరపు వెంకట రెడ్డయ్య కోరారు. కంకిపాడు మండలంలోని ఉప్పలూరు గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రెడ్డయ్య మాట్లాడుతూ త్రిపురలోని ప్రజలు కార్మికులు ఉద్యోగస్తులు సిపిఎంకు మద్దతుగా ఉండటంతో వారిపై బిజెపి నాయకులు కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కలపాల మురళి, జంపాన వీరస్వామి ,మొనగాల లక్ష్మీనారాయణ ,నారం సర్వేశ్వరరావు ,దానియేలు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు** : త్రిపురలో కార్మికుల ఆఫీసుల పైన కార్మిక నాయకుల ఇళ్ల పైన బిజెపి, ఆర్ఎస్ఎస్ గూండాలు చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ తాడిగడప పోరంకి సెంటర్లో మున్సిపాలిటీ కార్మికులు ఆటో కార్మికులు, బిల్డింగ్ కార్మికులు ,సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు ఎస్‌కె మస్తాన్‌వలి మాట్లాడారు. త్రిపురలో కార్మికులు, ఆఫీసులు, కార్మిక నాయకులు ఇళ్లపైన దాడులు చేయడం దుర్మార్గమన్నారు. సిఐటియు పెనమలూరు మండలం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రజలు, మేధావులు, ఉద్యోగస్తులు కార్మికులు గమనిస్తున్నారన్నారు. బిజెపి పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మీనారాయణ, అమలేశ్వరరావు, గొలుసు వీరయ్య, గోపిరెడ్డి ఆర్‌టిసి రాజేశ్వరరావు, సిహెచ్ రాంబాబు ఆర్‌టిసి శ్రీనివాసరావు, సిహెచ్ మోహన్ నరసయ్య, తమ్మిశెట్టి దుర్గారావు, వెంకటరెడ్డి, లక్ష్మణరావు, జోజ్ మేరీ, పద్మ రంగమ్మ, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

ఉప్పులూరులో

పోరంకి సెంటరులో

జగ్జీవన్‌రావు విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక ప్రభుత్వ కార్యక్రమం మచిలీపట్నంలోని మల్కా పట్నం బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహించాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు శనివారం సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ పరిపాలన అధికారి బాలాజీకి వినతి పత్రం

వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఉన్న అంబేద్కర్ భవన్ శిథిలావస్థకు వచ్చి కనీసం విద్యుత్ సౌకర్యానికి ఆటంకం కల్గుతుందని పేర్కొన్నారు. మరమ్మతులు చేయించాలని కోరారు. జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంఎస్పి సీనియర్ నాయకులు పెటేటి ప్రభాకర్, కృష్ణాజిల్లా ఎంఎస్పి కన్వీనర్ కొల్లూరి బసవ, బీడెల్లి మరి కుమార్, కొక్కిలిగడ్డ నవీన్, సువర్ణ రాజు, నలకుర్తి అశోక్, చాటగడ్డ మనోజ్, జోన్‌పూడి గణేష్, కిషోర్, మట్ట జయప్రకాష్, చిలుమూరి కిషోర్, జగన్, పూడి పథ్వి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం

విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం, గన్నవరం రైల్వే స్టేషన్ మూడో రైల్వే ట్రాక్ లైన్ వర్క్ నిమిత్తం గన్నవరం సెక్షన్ 33/11 కెవి వీరపనేనిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని ఏపీ సీపీడీసీఎల్ గుణదల కార్య నిర్వహణ ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బిబి గూడెం, గొల్లనపల్లి, గోపువారిగూడెం చిక్కవరం, కొత్తగూడెం, వీరపనేనిగూడెం, మెట్లపల్లి, తెంపల్లి, బల్లిపర్రు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వివరించారు.

ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో

భాగస్వాములు కావాలి

చిత్రలేఖనం పోటీ విజేతల బహుమతి ప్రదానంలో సెర్ప్ సిఇఒ ఇంతియాజ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చిత్రలేఖన కళ ద్వారా సమాజంలోని అనేక అంశాలను సృజనాత్మకంగా ఆవిష్కరించే కళాకారులు ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సెర్ఫ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎఎం.డి. ఇంతియాజ్ ఆకాంక్షించారు. నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం పదవ అఖిల భారత చిల్డ్రన్స్ అండ్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్‌ను డ్రీమ్‌యుగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ చిత్రలేఖన పోటీల్లో విజేతలైన చిన్నారులకు ఇంతియాజ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు చిత్రలేఖనం ఎంతో దోహద పడుతుం దన్నారు. ప్రకృతిని పరిరక్షిం చాలనే సందేశం తో నిర్వహిం చిన చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు చక్కని చిత్రాలను వేశార న్నారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి చిత్రలేఖన పోటీలు దోహదపడతాయని తెలిపారు. డైమండ్స్ అధినేత జాస్తి భాను ప్రకాష్ మాట్లాడుతూ చిన్నారుల్లో అద్భుతమైన శక్తి సామర్థ్యాలు ఉంటాయని వారి చిత్రాలను చూస్తే అర్థమవుతుందన్నారు. డ్రీమ్‌యుగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు పి.రమేష్ మాట్లాడుతూ పదేళ్లుగా ప్రతి ఏటా చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారులు వేసిన చిత్రాలను పరిశీలిస్తున్న సెర్ప్ సిఇఒ ఇంతియాజ్

మొదటి పేజీ తరువాయి

5న 'చలో ఢిల్లీ' విజయవంతం

ఎక్సైజ్ సంకాన్ని తగ్గించాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, కార్పొరేట్ టాక్స్ పెంచాలని, సంపాద పనులు తెచ్చి, ధనికులపై పన్నుల పెంచాలని తీర్మానించింది. ఈ సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనాన్ని వెలికి తీసి రూ.15 లక్షల ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో వేస్తామని ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయని విమర్శించారు. కార్మికులు, రైతాంగం కోరిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించలేదన్నారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పారని, కానీ రైతాంగానికి ఇచ్చిన హామీలు ఇప్పటికే అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రైల్వే, విద్యుత్, టెలికం, బొగ్గు, రక్షణ, రవాణా వంటి అనేక రంగాల్లో ప్రైవేటీకరణ మానిటైజేషన్ పాలసీని తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎస్‌కె.బాలాజీ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎల్.రాజు, ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు పి.రాజన్న, యూనివర్సిటీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు కెఎస్.కోటేశ్వరరావు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు టి.ప్రభుదాసు, కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నగర కన్వీనర్ ఎం.బాబూరావు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు వివిఎల్.నరసింహులు, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు సిహెచ్.శ్రీరాములు, బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఎ.చంద్రశేఖర్, ఆర్.మాధవరావు, టాక్స్ పేయిర్స్ అసోసియేషన్ నాయకులు వి.ఎస్.రామరాజు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడారు. ముందుగా ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎం.వి.సుధాకర్ ఆహ్వానం పలకగా, మధ్యతరగతి ఉద్యోగుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఆర్.అజయ్ కుమార్ సమన్వయం చేశారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

టెన్త్ పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

విద్యార్థులు ఆర్‌టిసి బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చు.

ప్రశ్న : పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ?

వేసవి దృష్ట్యా విద్యార్థులకు ప్రతి రూమ్ వద్ద తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్సకు వైద్య సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేస్తున్నాం. ఏవైనా సమస్యఖబదురైతే వెంటనే స్పందించేందుకు డిఇఒ కార్యాలయంలో వైర్‌లెస్ సెట్స్ కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నాం.

అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు

కేసులో ఇరికించి, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించి అనర్హుడిగా ప్రకటింపజేశారని అన్నారు. దీంతో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, నాయకులు వి.గుర్నాథం, ఎం.రాజేశ్వరరావు, పోతిన బేసికంఠేశ్వరుడు, షేక్ ఖాజామొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకు నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు నిమ్మరసం ఇచ్చి సత్యాగ్రహ దీక్షలను విరమింపచేశారు.

సిపిఐ సంఘీభావం

కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్షకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర నాయకులు జల్లి విల్సన్, ముప్పాళ్ల నాగేశ్వరరావు, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు తదితరులు హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మోడీ విధానాలను ప్రతిపక్షాలు ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు.

ఎస్టేట్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు

- వివిధ రూపాల్లో ఏడాదికి రూ. 30 కోట్ల రాబడి
- ప్రజాశక్తితో ఎస్టేట్ ఆఫీసర్ కె.అంబేద్కర్

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన ఎస్టేట్ విభాగం ఆస్తుల పరిరక్షణకు, వాటి నుంచి వివిధ రూపాల్లో సక్రమంగా ఆదాయాన్ని రాబట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్టేట్ అధికారి (ఇఒ) కె.అంబేద్కర్ చెప్పారు. మున్సిపల్ కాంప్లెక్స్‌లు, కళ్యాణమండపాలు, షాపింగ్ మాల్స్, పార్కింగ్ ప్రదేశాలు తదితర అనేక విలువైన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు, సూచనల మేరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా వాటి నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా, వాటి నుంచి రావాల్సిన గుడ్‌విల్, అద్దెలు సక్రమంగా వసూలు చేస్తూ, విఎంసి రాబడిని పెంచేందుకు ఎస్టేట్ వ్యవస్థ నిరంతరం కృషి చేస్తోందని ఇఒ వివరించారు. ఎస్టేట్ విభాగానికి సంబంధించి పలు అంశాలపై ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: ఎస్టేట్ ఆస్తుల ద్వారా ఏడాదికి విఎంసికి ఏ మేరకు ఆదాయం వస్తోంది?

ఎస్టేట్ విభాగం నుంచి విఎంసికి రూ.30 కోట్ల వరకు రాబడి వస్తుంటుంది. నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో 59 కాంప్లెక్స్‌లున్నాయి. వీటిలో 3,500లకు పైగా రూమ్‌లు ఉన్నాయి. వీటి ద్వారానే గుడ్‌విల్, అద్దెల రూపంలో ఏడాదికి రూ.20 కోట్ల వరకు రాబడి వస్తోంది. కమ్యూనిటీ హాళ్లు, కర్మల భవనాలు, కళ్యాణమండపాలు, పార్కింగ్ ప్రదేశాల ద్వారా మరో రూ.10 కోట్ల వరకు రాబడి వస్తుంటుంది.

ప్రశ్న: వివిధ పార్కింగ్ ప్రదేశాల కాంట్రాక్ట్ వల్ల వస్తున్న రాబడి ఎంత? మామిడి కాయల సీజన్లో ఆసీలు వసూలు కాంట్రాక్టును ఎంత మేరకు పాడుకున్నారు?

నగరంలోని కాళేశ్వరరావు మార్కెట్ పార్కింగ్ ప్రదేశం కాంట్రాక్ట్ ద్వారా ఏడాదికి రూ.92 లక్షలు, అలాగే ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ ద్వారా రూ.64 లక్షలు, కెబిఎన్ కాంప్లెక్స్ రూ.14.10 లక్షలు, గోవిందరాజుల మార్కెట్ రూ.9 లక్షలు, బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ రూ.5 లక్షలు, పద్మావతి ఘాట్ పార్కింగ్‌ప్లేస్ ద్వారా రూ.6 లక్షలు, విఎంసి ప్రధాన కార్యాలయం ఎదురు రోడ్డు పార్కింగ్ ద్వారా రూ.2 లక్షలు రాబడిగా వస్తున్నాయి. ఇక మామిడి కాయల ఆసీలు వసూలు ఈఏడాది రూ.18.18 లక్షల వరకు వెళ్లింది. ఇదే గతేడాది రూ.16 లక్షల వరకుపాట పడుకున్నారు.

ప్రశ్న: ఎన్‌టిఆర్ కాంప్లెక్స్‌పై రెండు మూడు అంతస్తులు ఖాళీగా ఉంటున్నాయి. కారణం చెప్పగలరు?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వీటి గుడ్‌విల్ ఎక్కువుగా ఉంది. దాని వల్ల వ్యాపారులు ముందుకు రాని పరిస్థితి. ఈ కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న 48 షాపుల్లో ప్రస్తుతం ఏడు షాపులు అద్దెకు తీసుకోవడానికి వ్యాపారులు ముందుకు వచ్చారు. వీటి ద్వారా రూ.40 లక్షల వరకు రాబడి వస్తుంది. ఒక్కో షాపు అద్దె నెలకు రూ.15 వేల చొప్పున ఉంటుంది. వీటి గుడ్‌విల్ ఒక్కో దానికి రూ.4 లక్షల నుండి రూ.8 లక్షల వరకూ ఉంటుంది. ఇంకా 41 షాపులు ఖాళీగానే ఉన్నాయి.

ప్రశ్న: శ్రద్ధ కాంప్లెక్స్‌ల నిర్వహణపై ఎందుకు శ్రద్ధ చూపడం లేదు?

ఈ అంశంపై కూడా తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాల్సి ఉంది. పెడ్తున్నాం కూడా. ఎక్కడికక్కడ కాంప్లెక్స్‌ల మరమ్మతులు, వాటి నిర్వహణపై కూడా తప్పని సరిగా శ్రద్ధ తీసుకుంటాం. పాత కాంప్లెక్స్‌లకు మరమ్మతులు చేయించే దగ్గర నుంచి విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుధ్యం, వాటి భద్రత తదితర అంశాల్లో ఎవరైతే అద్దెలకు తీసుకున్నారో వారే ముఖ్యంగా శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. వాటి పర్యవేక్షణపై విఎంసికి ముఖ్యపాత్ర ఉంటుంది.

ప్రశ్న: వివిధ కాంప్లెక్స్‌లు, ఇతర ఆస్తులకు సంబంధించి పూర్తి స్థాయిలో రాబడిని రాబట్టుకోలేకపోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులేమిటి?

ప్రధానంగా వీటి పర్యవేక్షణపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. కాంప్లెక్స్‌లు, ఇతర కమ్యూనిటీ హాళ్లు, కళ్యాణ మండపాలు ఏవైతే ఖాళీ అవుతున్నాయని ముందస్తుగానే గుర్తించడం, వాటికి మళ్లీ ఆక్షన్ పెట్టడం వంటివి చేయాల్సి ఉంది. గుడ్‌విల్‌తో పాటు అద్దెలు పూర్తి స్థాయిలో వచ్చేవిధంగా ప్లాన్ ఉంటుంది. కానీ ఈ విభాగంలో ముఖ్యంగా సిబ్బంది కొరత ఎదురవుతోంది. సిబ్బందిని భర్తీ చేసుకోవడంతోపాటు పర్యవేక్షణ పెంచుకోవడం, నిర్వహణా పరంగా ఎక్కడా గ్యాప్‌లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆ దిశగానే ఎస్టేట్ విభాగం ముందుకుపోతుంది. ఎస్టేట్ ఆస్తుల పరిరక్షణకు పాలకవర్గం, అధికారులతోపాటు వ్యాపారస్తులు, ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం. మరింత రాబడిని పెంచుకునేందుకు దృష్టి సారిస్తాం.

బాలికల్లో రక్తహీనత నివారణకు

తాటి బెల్లం పంపిణీ

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : కౌమార బాలికల్లో రక్తహీనత నివారణకు ప్రస్తుతం అందిస్తున్న ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లకు అదనంగా పాఠశాల విద్యార్థినులకు తాటి బెల్లాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రయోగాత్మ కంగా చేపట్టాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. కౌమార బాలికల్లో రక్తహీనత నివారణపై ఆదివారం ఆయన విద్య, వైద్య ఆరోగ్య, సాంఘీక సంక్షేమ అధికారులతో టెలికాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కౌమార బాలికల్లో రక్తహీనత నివారణకు అనీమియా ముక్తి భారత్ పథకం ద్వారా ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను పాఠశాలలు, కళాశాలల్లో పంపిణీ చేస్తామన్నారు. టాబ్లెట్లకు అదనంగా తాటి బెల్లాన్ని పంపిణీ చేస్తే రక్త హీనతను మరింత త్వరగా నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సాధారణ బెల్లాన్ని హైడ్రోజన్ సల్ఫర్ల మిశ్రమంతో తయారు చేయడం వల్ల బాలికల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు. తాటి బెల్లంలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటుందని, ఇది రక్తహీనత నివారణకు ఉపయోగపడుతుందని అన్నారు. తాటి బెల్లం పంపిణీ కార్యక్రమాన్ని ముందుగా కస్తూరిభా బాలికల పాఠ శాలలు, మోడల్ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ హాస్టల్లో పంపిణీ చేసేం దుకు సంబంధిత అధికా రులు చర్యలుతీసుకోవాలన్నారు. ప్రయోగాత్మకంగా తాటి బెల్లాన్ని పంపిణీ చేసి రక్తహీనత నివారణలో మంచి ఫలితాలు వస్తున్నాయని గమనిస్తే స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలోని అన్ని పాఠశాలలకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వారం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఎంపిడిఒలు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్‌డిఒలు, డిఆర్ఒ, జాయింట్ కలెక్టర్ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బివి.విజయ భారతి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని, డిఇఒ సివి.రేణుక, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మహేశ్వర్, డిహెచ్ఒ బాలాజీ, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE XI ADDL. CHIEF JUDGE CUM-MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURTS AT :: HYDERABAD

M.V.O.P.No.2216 OF 2022

Between
Smt. O.Rani & 3 others ...Petitioners
AND
Mohammad Sulthan Baig & 2 others ...Respondents

To
R1& R2
1) Sri Mohammad Sulthan Baig S/o. Mohammad Majeed Baig Aged 44 years, Occ: Driver of vehicle Lorry bearing No. AP 16 TJ 4739, R/o. H.No. 6-136/1, Bapulapadu Road, Vijaya wada, Krishna Dist.,A.P. - 521 105.
2) Thota Venkateswara Rao S/o. Venkata Ramaiah, Aged: Major, Occ: Owner of vehicle Lorry bearing No. AP 16 TJ 4739, R/o. 14-49, Thulasi Nagar, 3RD Line, Kanur, Penamaluru, Krishna Dist., Andhra Pradesh 520 007

NOTICE

Take Notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 17-04-2023 for your appearance. Hence appear before the above said Court on **17-04-2023** at **10.30** am or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)

C.S. Choudary, M.A., B.L., Advocate
H.No.13-6-439/1/A/29. Balaji Nagar, Gudimalkapur, 500 006, Telangana.

మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు నాశనం

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ దాసు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే యువత భవిష్యత్తు అంధకారం అవుతుందనీ, యువత వీటికి దూరంగా ఉండేలా స్వచ్ఛంద సంస్థలు, డ్రగ్ డిఎడిక్షన్ సెంటర్ కౌన్సిలర్లు కృషి చేయాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఆర్.కె దాసు సూచించారు. కృష్ణాజిల్లా విభిన్న ప్రతిభావంతులు, టి.జి, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి మాదక

మాట్లాడుతున్న ఎంఆర్‌కె దాసు

ద్రవ్యాల దుర్వినియోగ నివారణ జాతీయ, రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డ్రగ్ డిఎడిక్షన్ సెంటర్ కౌన్సిలర్లు, ఈ రంగంలో పని చేస్తున్న ఎన్.జి.ఓ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు రెండో రోజు ఆదివారం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతులు, టి.జి, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్ మాట్లాడుతూ తెలిసో తెలియకో మత్తు పదార్థాల భారిన పడిన యువతను చైతన్య పరచి ఆ వ్యసనాలతో ముంచుకొచ్చే అనర్థాలను అర్థం అయ్యేలా చెప్పాలని సూచించారు. సైకాలజిస్టు గ్రేడ్ శంకరరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటును తొలి దశలోనే గుర్తిస్తే చాలా వరకు మాన్పించొచ్చున్నారు. ఈ కార్య క్రమంలో సైకాలజిస్టులు, రిసోర్స్ పర్సన్లు శ్రావణి, విజయరత్నం, రవి భార్గవ, ఎల్.వి రావు, హనుమంతరావు, హిమబిందు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.15 వేలు పరిహారం అందించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-కోడూరు

వర్షాల కారణంగా అపరాల పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకునేందుకు ఎకరానికి రూ.15 వేలు పరిహారంగా చెల్లించాలని ఎపి రైతుసంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్‌చేశారు. కోడూరు గ్రామంలో రైతు సంఘం నాయకులు రేపల్లె రాము నివాసం వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాల కారణంగా అపరాల పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వారందరూ ప్రభుత్వం ఆదుకోవాలని ముక్తకంఠంతో కోరుతున్నారన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని ఆయన కోరారు. రైతు పండించిన చివరి గింజ ను కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. రైతాంగ సమస్యలపై ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైతు సంఘ నాయకులు ఆవుల బసవయ్య మాట్లాడుతూ పాలకాయతిప్ప అవుట్ ఫ్లాల్ స్లూయిస్ తక్షణమే పునర్నిర్మాణం చేయాలని కోరారు. ఇ రైతు సంఘ నాయకులు రేపల్లె యోగ ప్రకాష్, మెండు వెంకట కృష్ణారావు, మహమ్మద్ లతీఫ్, తమ్మా రత్తయ్య, బాలగోపాల రామకృష్ణరాజు, గరికపాటి కన్నారావు, కంచరపల్లి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌరిశెట్టి నాగేశ్వరరావు

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట : వెంకటరమణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ తెలిపారు. ఆదివారం అవనిగడ్డలోని వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయం వద్ద వైయస్సార్ యాంత్రీకరణ కార్యక్రమం ద్వారా అవనిగడ్డ మండలంలోని ఐదు వైఎస్ఆర్ యంత్ర సేవా కేంద్రాల సభ్యులకు

వ్యవసాయంత్రాలను పంపిణీచేస్తున్న వెంకటరమణ

ట్రాక్టర్లను అందజేశారు. వెంకటరమణ మాట్లాడుతూ గతంలో వ్యవసాయం దండగ అని చంద్రబాబు నాయుడు చెబితే వ్యవసాయం దండగ కాదు పండగ అని చేసి చూపించిన నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తుచేశారు. కొనసాగింపుగానే ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుండి వ్యవసాయాన్ని యాంత్రికరణ ద్వారా రైతులకు పనిముట్లు అందజేయడంతో పాటు సాగు కోసం అవసరమైన పెట్టుబడిని రైతు భరోసా ద్వారా అందజేస్తున్నారన్నారు. సిహెచ్ సి కేంద్రం అవనిగడ్డ 5, అశ్వరావు పాలెనికి చెందిన దేవాన్ష్ సిహెచ్ సెంటర అవనిగడ్డ 3, శ్రీ రాజారెడ్డి సిహెచ్ సి శ్రీ అంకాలమ్మ గ్రూపులకు ట్రాక్టర్లు అందజేశారు. ఒక్కొక్క గ్రూపుకు సభ్యుల వాటా కింద రూ.3,71,957 చెల్లించగా బ్యాంకు కూడా అదే మొత్తం అందించారు. రూ.2,97, 566 రైతులకు సబ్సిడీగా మహేంద్ర కంపెనీ ట్రాక్టర్లకు అందజేయగా న్యూ హాలాండ్ ట్రాక్టర్‌కు రూ.3,65,104 గ్రూప్ వాటా కాగా బ్యాంకు నుండి రూ.3,65,104 రుణంగా అందజేశారు. రూ.రెండు లక్షలు రైతులకు సబ్సిడీ అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, రైతు విభాగం కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల కన్వీనర్ కడవకొల్లు నరసింహారావు, పార్టీ నాయకులు సింహాద్రి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, వ్యవసాయ శాఖ మండల అధికారి వి.శౌరమ్మ సిబ్బంది, వైసిపి నాయకులు గాజుల గోపి, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐవిఎం ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ దాతృత్వంతో నిరుపేదలకు నిత్యావసర సరుకులు, బియ్యం

పంపిణీ కార్యక్రమం ఆదివారం చల్లపల్లిలో జరిగింది. స్థానిక కోమలానగర్, ప్రభుత్వాసుపత్రి వెనుక జీవించే ఎస్టీలు, సంచారజాతులు, చిత్తుకాగితాలు ఏరుకుని జీవించే నిరుపేదలు 70 కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల విలువైన నిత్యావసరాలను డా.వేములపల్లి సురేష్ అందించారు. ప్రతినెలా నిరుపేద కుటుంబాలకు సరుకులు అందిస్తున్న ఆయన పేద విద్యార్థుల విద్యాభివృద్ధికీ, పేదలకు వివిధ రూపాల్లో సహాయాలను అందిస్తున్నారు.

ఘనంగా అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు జిల్లాలోని పలుచోట్ల ఆదివారం జరిగాయి. గన్నవరం : బాపులపాడు టి డి పి కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షుడు దయాలరాజేశ్వరరావు కేకు కట్‌చేశారు. ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు, వడ్రాణం హరిబాబు నాయుడు, చిరుమామిళ్ళ సూర్యనారాయణ ప్రసాద్, గుండవనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, చెన్నుబోయిన శివయ్య, వేగిరెడ్డి పాపారావు పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు వడ్రానం హరిబాబు నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దండు సుబ్రహ్మణ్య రాజు, గన్నవరం టౌన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్, ఉంగుటూరు మండల అధ్యక్షులు ఆరుమళ్ల కృష్ణారెడ్డి, జిల్లా తెలుగు రైతు నాయకుడు, మొవ్వ వెంకటేశ్వరరావు, బోడపాటి రవికుమార్, చెక్కవరపు నాగమణి, బుస్సే సరిత, నెక్కంటి శ్రీదేవి, ఖమ్మం పాటి బోసు, పరిటాల జోగేంద్ర, కాట్రగడ్డ అరుణ కుమారి, కంచర్ల ఈశ్వరరావు, పాలడుగు మల్లికార్జునరావు, తంగిరాల శ్రీనివాసరావు, దేవినేని సులోచన, మేడేపల్లి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ గొర్జి సత్యనారాయణ, పోలాసి ఉమామహేశ్వరరావు, వసంతవాడ దుర్గారావు, గోవాడ శివా, కంచర్ల సుధాకర్, షేక్ జానీషరీఫ్, సయ్యద్ జబీన్, గొర్ల శ్రీలక్ష్మీ, నీరుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** గాంధీ క్షేత్రంలోని టిడిపి కార్యాలయంలో నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, బండే కనకదుర్గ, బండి రాఘవ, బచ్చు రఘునాథ్, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, మాదివాడ రత్న రావు, షేక్ బాబావలి, పుల్లగోరు రాజేంద్రావు, లింగం బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, గుంటూరు వినయ్, భోగిరెడ్డి బుజ్జి, మాదివాడ కుటుంబరావు, యలవర్తి చిన్న, గరికపాటి హరి, చెన్ను గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

మున్సిపల్ కార్మిక సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు బి రాజేష్ కోరారు. ఉయ్యూరులోని మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్ వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శేఖర్, అధ్యక్షులు బాలకృష్ణ, కోశాధికారి కనకదుర్గ, ఉపాధ్యక్షులు రామయ్య, చింతయ్య, మున్సిపల్ కార్మిక నాయకులు దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంకల్ప సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మోదీ నిరంకుశ వైఖరి నశించాలనీ, రాహుల్ గాంధీపై పెట్టిన లోక్ సభ సభ్యత్వం రద్దు చేయాలన్న కేసుని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంకల్ప సత్యాగ్రహ నిరసన దీక్ష ఆదివారం స్థానిక పెదన రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు.

దీక్షలో పాల్గొన్న నాయకులు

మచిలీపట్నం జిల్లా అధ్యక్షులు లామ్ తాంతి కుమారి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాహుల్‌గాంధీ పట్ల తీవ్ర నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, పిసిసి సెక్రెటరీ మొహమ్మద్ దాదాసాహెబ్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఫిరోజ్ బేగ్, డిసిసి మీడియా చైర్మన్ ఊటుకూరి శాంతిరాజు, పెడన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి లింగాల సుధాకర్ రావు, పామర్రు నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి పెదపూడి దిలీప్, డిసిసి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ చాన్ బాషా, పట్టణ మచిలీపట్నం అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్ అవనిగడ్డ మండల అధ్యక్షుడు దిడ్ల వీర రాఘవులు విజయవాడ సిటీ వైస్ ప్రెసిడెంట్ యు జోసెఫ్, పీసీసీ డెలిగేట్ నల్లబోలు కుమారి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆహార నియమాలను పాటిస్తేనే ఆరోగ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రపంచంలో మానవాళి చిరుధాన్యాలతో మాత్రమే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతారని డాక్టర్ ఖాదర్‌వలి

మాట్లాడుతున్న ఖాదర్‌వలి

తెలిపారు ఆదివారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గాంధీ క్షేత్ర కమిటీ రైతు నేస్తం ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో సి రుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాదరవలి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతు నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, డాక్టర్ ఖాదర్ వలీలను బుద్ధ ప్రసాద్ సత్కరించారు ఈ కార్యక్రమానికి అవనిగడ్డ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు గడువు పెంచాలి : జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఆర్బీకేల ద్వారా దాన్యం కొనుగోలు గడువు పెంచాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాకు శేషుబాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనిపై స్థానిక ఎమ్మెల్యే కలగజేసుకొని ప్రభుత్వ పరిహారం చెల్లించే లా చర్యలు తీసుకోవాలని కోరారు. అశ్వరాపాలెం గ్రామంలో దెబ్బతిన్న మినిమం పంటను ఆయన స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. మార్చి నెల చివరికి ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోళ్ల గడువు ముగిస్తుందని పేర్కొన్నారు. వర్షాల కారణంగా దివిసీమలో ధాన్యం నూర్పిడి పూర్తి కాలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కటికల వసంత్, బొప్పన భాను, అశ్వరా పాలెం గ్రామం ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, పార్టీ అధ్యక్షులు దాసినేని నాగరాజు, బచ్చు

శ్రీహరి, తుంగల నరేష్, బొప్పన ఫృధ్వీ, కమ్మిలి సాయి భార్గవ, హోసూర్ అవినాష్, యక్కటి రంగనాథ్, పంద్రాజు భాస్కరరావు, గరికిపాటి రాజేష్, ఇంకొల్లు రేణుకయ్య పాల్గొన్నారు

ఓపెన్ యూరినల్స్ తొలగించాలి

- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని వ్యాపారుల ఆవేదన

చిట్టూరి కాంప్లెక్స్ వద్ద పబ్లిక్ యూరినల్స్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక వన్‌టౌన్‌లోని చిట్టూరి కాంప్లెక్స్ వద్ద ఉన్న భావన్నారాయణ వీధిలో ఓపెన్ పబ్లిక్ యూరినల్స్‌ను ఏర్పాటు చేయడంతో స్థానికంగా ఉన్న షాపుల వారు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. వన్‌టౌన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వెనుక సందులో ఉండే భావనారాయణ స్ట్రీట్‌లో ఇటీవల కొత్తగా ఓపెన్ పబ్లిక్ యూరినల్స్‌ను ఏర్పాటు చేశారు. అయితే అక్కడే నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని ఒక పక్కా పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ జరుగుతుంది. దాని పక్కనే ఉన్న ఖాళీస్థలంలో కొత్తగా ఓపెన్ యూరినల్ టాయిలెట్‌ను ఏర్పాటు చేయడం వలన అటువైపు నడవాలంటే మహిళలు సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని వాపోతున్నారు. నిత్యం ఎంతో రద్దీగా ఉండే చిట్టూరి కాంప్లెక్స్ పరిసర ప్రాంతంగా ఉన్న ఈ వీధిలో ఓపెన్ పబ్లిక్ యూరినల్స్ ఏర్పాటు చేయడం సరైంది కాదని స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న పబ్లిక్ టాయిలెట్లను ప్రజలు వినియోగించుకుంటున్నారని, దానికి తోడు అదనంగా ఈ ఓపెన్ పబ్లిక్ యూరినల్స్ ఏర్పాటు చేయడం వలన ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తుందని వ్యాపారులు, నిత్యం కాంప్లెక్స్‌కు వచ్చే కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఓపెన్ పబ్లిక్ యూరినల్స్ ప్రజల విజ్ఞప్తి మేరకు నగరపాలకసంస్థ అధికారులు తొలగించడం జరిగింది. అయితే ఓ నెల రోజుల క్రితం మళ్లీ ఇక్కడ ఓపెన్ పబ్లిక్ యూరినల్స్‌ను ఏర్పాటు చేయడంతో స్థానిక వ్యాపారులు, ప్రజలు వ్యతిరేకతను కనబరుస్తున్నారు. స్థానిక వ్యాపారుల, అలాగే స్థానిక ప్రజల ఇబ్బందులను గమనించి ఈ ప్రాంతం నుంచి ఈ ఓపెన్ పబ్లిక్ యూరినల్స్‌ను నగరపాలక సంస్థ అధికారులు తొలగించాలని పలువురు షాపు వ్యాపారస్తులు, ప్రజలు కోరుతున్నారు.

నాగేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

అన్నదానం ప్రారంభిస్తున్న వేమా సురేష్ బాబు

ప్రజాశక్తి-కంచికచర్ల : స్థానిక జుజ్జూరు రోడ్డులో గల నాగేంద్ర స్వామి 41 వ బ్రహ్మోత్సవాలు (తిరునాళ్ళు) ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంచికచర్ల, వీరులపాడు మండలాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువజన మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ వైసిపి అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ప్రారంభించారు. ఆదివారం సాయంత్రం వీరులపాడు మండలం నరశింహారావుపాలెం గ్రామానికి చెందిన కోలాట, భజన బందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మాట్లాడే బొమ్మ, హరికథ, బుర్రకథ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

28 నుండి సీతారాముల బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గంపలగూడెం : మండల కేంద్రమైన గంపలగూడెంలో గల శ్రీ సీతారాముల స్వామి వర్ల బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుండి ఏప్రిల్ రెండో తేదీ వరకు జరగనున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా 30వ తేదీ స్వామివారి కల్యాణం జరుగుతుందని, కళ్యాణ రోజున భక్తులు విరివిగా పాల్గొనాలని కోరారు .

డ్వాక్రా మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక 1వ డివిజన్, 23, 26 డివిజన్లలో వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత కార్యక్రమం ఆదివారం జరిగింది. 1వ డివిజన్‌లోని 228 గ్రూపులకు రూ.1.66 కోట్లు, 23వ డివిజన్‌లో 31 గ్రూపులకు రూ.27.52 లక్షలు, 26వ డివిజన్‌లో 91 గ్రూపులకు రూ.70.43 లక్షలను వారి వారి ఖాతాలో జమ చేశారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్లు, డ్వాక్రా గ్రూపు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ డ్వాక్రా మహిళల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్పొరేటర్ ఉద్దంటి సునీత, పిఎ యుసిడి కె శకుంతల, వైసిపి నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు, గొల్లభామ పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా తీర్మానం హర్షణీయం

- బిషప్ తెలగతోటి రాజారావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దళిత క్రైస్తవులను ఎస్.సి. హెూదా కల్పించాలని ఎపి అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తీర్మాణం చేయడంపై ది ఆంధ్రప్రేదశ్ ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చిస్ ఆఫ్ విజయవాడ హర్షం వ్యక్తం చేస్తుందని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. ఆదివారం సాయంత్రం బెంజిసర్కిల్ వద్ద గల సెయింట్ పాల్స్ కథెడ్రల్ చర్చి ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా బిషప్ రాజారావు మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 27వ తేదీన ఎపి ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చిస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలసి దళిత క్రైస్తవులకు ఎస్‌సి హెూదా కల్పించాలని కోరినట్లు తెలిపారు. దీనితో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి గత శుక్రవారం అసెంబ్లీలో ఎస్‌సి హెూదాపై తీర్మాణం చేయించారన్నారు. కృష్ణా, గతోదావరి డయోసిస్ సిఎస్ఐ బిషప్ టి.జార్జికోర్నిలియస్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో కూడా దళిత క్రిస్టియన్లకు ఎస్‌సి హెూదా కల్పించాలని చట్టం చేసేవిధంగా ముఖ్యమంత్రి కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మోన్సిగ్నోర్ సెయింట్ పాల్స్ కథెడ్రల్ విచారణ కర్తలు ఎపిఎఫ్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఫాదర్ మువ్వల ప్రసాద్, సి.ఎస్.ఐ. పాస్టర్ హిందుపల్లి కరుణానిధి, ఫాదర్లు పాల్గొన్నారు.

తిరువూరు బాలోత్సవానికి అపూర్వ స్పందన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులో శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాలలో నియోజకవర్గ స్థాయిలో శనివారం నిర్వహించిన తిరువూరు బాలోత్సవం కు అపూర్వ స్పందన లభించిందని బాలోత్సవ కమిటీ ప్రధా నకార్యదర్శి ఎం.హరికష్ణ, కడిమి పా పారావులు తెలిపారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ తొలిసారిగా జరిగిన బాలోత్సవం విజయవంతం కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తిరువూరు, గంపలగూడెం, ఏ.కొం డూరు, విస్సనపేట మండలాల నుండి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 1500 మంది పైగా విద్యార్థులతో పాటు వారిని తీసుకుని ఉపాధ్యా యులు, తల్లి దండ్రులు అధిక సంఖ్య లో పాల్గొని ఒక పండగ వాతావరణా న్ని కలిగించారన్నారు. 18 అకడమిక్, 8 సాంస్కృతిక విభాగాలలో మొత్తం 26 అంశాలలో బాల బాలికలు పోటీ పడి తమలో దాగివున్న కళా నైపుణ్యా న్ని, ప్రతిభా పాటవాన్ని ప్రదర్శించారని కొనియాడారు. తిరువూరు బాలోత్సం వచ్చిన ప్రతి ఒక్కరిలోనూ ప్రేరణ కలి గించిందన్నారు. ఇటువంటి బాలోత్స వాలు విద్యార్థులలో సజనాత్మక ఆలో చనలు పెంచడమేకాకుండా వారిలో కొత్త ఉత్సాహంను నింపుతాయని, అం దుకే ఇటువంటి బాలోత్సవాలు ప్రతి సంవత్సరం, వీలైన ప్రతిచోట నిర్వహి స్తామని ముఖ్యవక్తగా హాజరైన ఎమ్మె ల్సీ కె.ఎస్.లక్ష్మణరావు చెప్పిన మాట లు మాకు మరింత ఉత్సాహం కలిగిం చాయని పాపారావు, హరికష్ణ పేర్కొ న్నారు. భరతమాత ఏకపాత్రాభిన యం, కాంతార వేషధారణ, నత్యం, విద్యార్థిని చేసిన కర్రసా ము,వివిధ పాటలకు వేసిన నత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయని చెప్పారు. బాలో త్సవం విజయవంతం కావటానికి ప్రభు త్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో వాలంటీర్లు, వివి ధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయు లు, యాజమాన్యం, విజయవాడ బాలోత్సం బాధ్యులు రామరాజు, తిరు వూరు బాలోత్సవ కమిటీ కోశాధికారి గుళ్లపల్లి వెంకటరత్నం, ఎం.నాగేంద్రప్ర సాద్, ప్రజా సంఘాల భాద్యులు, నాయకులు, ఎల్.గంగాధర్, పి.శోభన్ బాబు, పి.వి.శరత్, పి.రామకష్ణ, కాబో లు లక్ష్మణరావు,పి.శ్రీనివాసరావు, కూరపాటి వెంకటర త్నం, ఎం.ప్రభాకరరావు, ఎస్వీ. భద్రం, నూకల సత్యనారాయణ, జెట్టి శ్రీనివా సరావు, చప్పిడి సురేష్, మరకాల ఇజ్రా యిల్, ఆకుల రవి, బి.వెంకటేశ్వరరా వు, సాంబారు వెంకటేశ్వర్లు, డి.అపర్ణ, ఉషారాణి, భరతకుమారి, ఎం.రాంప్ర దీప్, సుదర్శన్, చెరుకు సత్యనారాయ ణ, డి.శివరామకష్ణ, ఎం.చింతయ్య, రెబ్బ మల్లి, ఎం.మరియమ్మ, ఎం.లక్ష్మీ, ఎం.నాగమణి, రవికుమారి, సుందర య్యకాలనీ, తదితర ప్రాంతాల మహి ళలు తమతమ సేవలు అందించారని తెలిపారు. బాలోత్సం వచ్చిన వారంద రికీ బోజనాల ఏర్పాటుకు, కార్యక్రమం విజయవంతం కావటానికి సహకరిం చిన దాతలకు, శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంకు హరికష్ణ, పాపారావులు అభినందనలు తెలిపా రు.

బాలోత్సవంలో 'నాగార్జున' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : స్థానిక శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన తిరువూ రు బాలోత్సవంలో తమ విద్యార్థులు అత్యంత కళా నైపుణ్యాన్ని కనబర్చి విజేతలుగా నిలవటం ఎంతో ఆనందం గా ఉందని తిరువూరు నాగార్జున పాఠ శాల ప్రిన్సిపాల్ కె .నరసింహారావు తెలిపారు. ఆదివారం పాఠశాల ఆవరణ లో ఆయనతోపాటు నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ వి.నాగేశ్వరరావు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు విద్యార్థుల ను అభినందించారు. ఈసందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ సీనియర్స్ విభాగంలోని తెలుగు వ్యా సరచనలో వి.హాసిని, డి.జోష్ణ ప్రథమ స్థానం, క్విజ్ లో ఎస్. కె. ఆసిఫ్, బి. మనోజ్ కుమార్, వర్షిని ద్వితీయ స్థానాలు, డిబేట్ లో జె.భవిష్య, క్లాసి కల్ డాన్స్ లో టి.మోక్షిత ప్రథమ స్థానా లు, జానపద నత్యంలో ఎస్.కె.తస్లీ మా, బి.సువర్ణ, ఎం.వీక్షిత, టి.రిష్మా లు ద్వితీయ స్థానం, తెలుగులో మాట్లాడ టం పోటీలో డి.జోష్నా ప్రథమస్థానం సాధించిందని తెలిపారు. జూనియర్స్ విభాగంలో సైన్స్ ఎగ్జిబిషన్ పోటిలో శ్రీనివాస్ ప్రథమ స్థానం తెలుగులో మాట్లాడటం పి. సుప్రియ ద్వితీయ స్థానం, మెమరీ టెస్ట్ లో ఎం.మాన్విత ప్రథమ స్థానంలో, క్లాసికల్ డాన్స్ లో పూజిత ప్రత్యేక బహుమతులను పొం దారని వెల్లడించారు. బాలబాలికలు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతులు మీదగా బహు మతులు అందుకోవటం ఆనందంగా ఉందని నరసింహారావు పేర్కొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అడ్వైజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జునరావు అన్నారు. నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం నందు 100 కులాల నాయకులతో రాజ్యాధికారం పేరుతో సదస్సు ఆదివారం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న తట్టి అర్జునరావు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలలో బిసి ముఖ్యమంత్రులు అద్భుతంగా పాలించారని, రెండు తెలుగు రాష్ట్రాలలో నేటి వరకు ఒక్క బిసి ముఖ్యమంత్రి లేకపోవడం బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. సమగ్ర నాయకత్వాన్ని అందించేది బహుజనులు మాత్రమేనన్నారు. డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ బహుజన నాయకులకు ఓటు వేస్తే ఏవిధంగా లాభం పొందుతారో ప్రతి ఒక్కరికీ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పార్స్ ఏపీ స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి అప్పారావు, డాక్టర్ పి. పరమశివన్, కటికల రవికుమార్, సంధ్య.గురజాల శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.

సిపి లెవెన్ జట్టుకు టీ 20 కప్

ప్రజాశక్తి-విజయవాడ : సి.పి.లెవెన్ జట్టు ఐదు పరుగుల తేడాతో గోస్పోర్ట్స్ ఇంటర్ ప్రొఫెషనల్ టీ-20 ఛాంపియన్ షిప్‌ను కైవశం చేసుకుంది. విజయవాడ రూరల్ అడవినెక్కలం గో స్పోర్ట్స్ క్రికెట్ గ్రౌండ్‌లో సిపి లెవెన్, అర్మదా సిసి జట్ల మధ్య ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న సి.పి.లెవెన్ జట్టు కెప్టెన్ నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆధ్వర్యంలో ఇరవై ఓవర్లలో 8 వికెట్లను కోల్పోయి 114 రన్స్ చేశారు. అనంతరం బ్యాటింగ్‌కి దిగిన ఆర్మదా సి.సి.జట్టు ఇరవై ఓవర్లలో 9 వికెట్లను కోల్పోయి 109 రన్స్ చేసినారు. ఈ మ్యాచ్ లో సి.పి.లెవెన్ జట్టు ఐదు పరుగుల తేడాతో గోస్పోర్ట్స్ ఇంటర్ ప్రొఫెషనల్ టీ-20 ఛాంపియన్ షిప్ గెలుచుకుంది. మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ గా సి.పి.లెవెన్ జట్టు కెప్టెన్ నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా నిలవగా, మాన్ అఫ్ ది సిరీస్ సి.పి.లెవెన్ జట్టు నుండి జి.శ్రీనివాస్ ,మాన్ అఫ్ ది ఫైనల్‌గా సి.పి.లెవెన్ జట్టు నుండి అమలేశ్వర రావు ఎంపిక అయ్యారు. మ్యాచ్ అనంతరం గోస్పోర్ట్స్ క్రికెట్ అకాడమీ

డైరెక్టర్లు సి.ఆర్.మోహన్ ,రమేష్ , మల్లేష్ , శ్యాం కుమార్ , శ్రీకాంత్ , నగర పోలీస్ కమీషనర్ ఛాంపియన్ షిప్ కప్‌ను విజేతలకు అందజేసి, అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.